**PUBLIC NOTICE**

All the general public here by informed that **Mr. Aravind Kutekar S/o Gangandhar, Occ: Agriculture, R/o H.no. 19, Belgaon village, R/M Kubeer, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open place of dismantled house bearing no. 1-117 (Assessment no. 209) admeasuring 600 Sq. feet = 66.66 Sq. yards = 55.73 Sq. meters situated at Sirpelli village, R/M Kubeer Dist. Nirmal, Telangana State which is bounded by East: road, West: road, North: house of G. Bantu and South: house of Narayan. At present **Mr. Aravind Kutekar S/o Gangadhar** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of Small & Medium Enterprises loan.
As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.
Hence this notice.
**Sd/- J.KRISHNA MOHAN RAO, ADVOCATE**
H.No-1-3-458 ,Road No 2,Shastri nagar
Dist. Nirmal. Cell: No 99592 98938

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Smt. Myakala Pramila W/o Narsappa, Occ: household, R/o H.no. 5-79, Jainalab Galli - Kubeer, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot no. 24 in Sy.no. 194/^B admeasuring 25x40 = 1000 Sq. feet = 111.11 Sq. yards situated at Bhainsa, under limits of municipality Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East: plot no. 23, West: 20' wide road, North: others land and South: plot no.25. At present **Smt. Myakala Pramila W/o Narsappa** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of Small & Medium Enterprises loan.
As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.
Hence this notice.
**Sd/- J.KRISHNA MOHAN RAO, ADVOCATE**
H.No-1-3-458 ,Road No 2,Shastri nagar
Dist. Nirmal. Cell: No 99592 98938

**PUBLIC NOTICE**

All the general public here by informed that **Sri. K. Mahesh S/o Vittal, Occ: Agriculture, R/o H.no. 4-96, Palsi village, R/M Kubeer, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot no. 48 in Sy no. 140 admeasuring 900 Sq. feet 100 Sq. yards = 83.61 Sq. meters situated at Bhainsa, under limits of municipality Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East: 20' wide road, West: plot no. 30, North: plot no. 49, South: plot no. 47. At present **Sri. K. Mahesh S/o Vittal** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of Small & Medium Enterprises loan,
As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.
Hence this notice.
**Sd/- J.KRISHNA MOHAN RAO, ADVOCATE**
H.No-1-3-458 ,Road No 2,Shastri nagar
Dist. Nirmal. Cell: No 99592 98938

నమస్తే తెలంగాణ CLASSIFIED

**CHANGE OF NAME**

★ I, CHEERLA TIRUPATI, R/o. 23-225/1-117, Road No. 2, Surya Nagar, Chunnambatti Wada, Mancherial, TS. Changed My Name as CHEERLA THIRUPATHI REDDY, S/o. Malla Reddy.
NT-328435

★ I, CHEERLA JYOTHI, R/o. 23-225/1-117, Road No. 2, Surya Nagar, Chunnambatti Wada, Mancherial, TS. Changed My Name as CHEERLA LALITHA, W/o. Thirupathi Reddy.
NT-328435

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# కార్యకర్తలు అధైర్య పడొద్దు

■ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి విలాస్ గాదేవార్


మాట్లాడుతున్న విలాస్ గాదేవార్

భైంసా, మార్చి 21: కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని, సమన్వయంతో పనిచేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి విలాస్ గాదేవార్ అన్నారు. పట్టణంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు పార్టీ వీడుతున్నారని, అయినా అధైర్యపడొద్దన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గెలుపునకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సూచించారు.


నిరుపయోగంగా దస్తురాబాద్ ఎమ్మార్సీ కార్యాలయం


పగిలిన కిటికీ అద్దాలు

# పేరుకే భవనం.. నిర్వహణ శూన్యం

- ప్రారంభించి 14 నెలలైనా వినియోగంలోకి రాని ఎమ్మార్సీ కార్యాలయం
- సిబ్బందిని నియమించాలని కోరుతున్న ఉపాధ్యాయులు స్థానికులు

దస్తురాబాద్, మార్చి 21 : మండల కేంద్రంలో ఎమ్మార్సీ భవనాన్ని ప్రారంభించి, 14 నెలలు దాటినా ఇంకా వినియోగంలో రాలేదు. కొత్తగా ఏర్పాటు చేసిన దస్తురాబాద్ మండలంలో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సమగ్ర శిక్షా అభియాన్ కింద ప్రత్యేక నిధులు రూ. 31 లక్షలు వెచ్చించి అన్ని హంగులతో మండల విద్యా వనరుల కేంద్రం భవనాన్ని కేసీఆర్ ప్రభుత్వం నిర్మించింది. విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యా వనరుల కేంద్రాన్ని ప్రారంభించారు. నిర్వహణ లేక భవనం ప్రస్తుతం అస్తవ్యస్థంగా మారింది. భవనం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. భవనం ఉన్నా కాంప్లెక్స్ సమావేశాలు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం భవనం కిటికీ అద్దాలు, రేలింగ్ దెబ్బతిన్నాయి. ఇక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. ఉన్నతాధి కారులు దృష్టి సారించి, అవసరమైన సిబ్బందిని నియమించి భవనాన్ని అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని స్థానికులు, ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు.

# దేగాంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తా

- ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్, మార్చి, 21: దేగాం గ్రామాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. గురువరం ఎమ్మెల్యే నివాసంలో దేగాం గ్రామానికి చెందిన నాయకులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. గ్రామంలోని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు పేదలకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, గ్రామ సమస్యలన్నింటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీటీసీ సుభాష్ పటేల్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కిష్టయ్య, బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సిరం సుష్మా రెడ్డి, తదితరులున్నారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత


తానూర్: పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్

తానూర్, మార్చి 21: దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ అన్నారు. మండలంలోని మొగిలి గ్రామంలో గురువారం అఖండ హరినామ సప్తాహం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ వ్యసనాలకు దూరంగా ఉండి, సన్మార్గంలో నడవాలని సూచించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువా, పూలమాలతో సన్మానించారు. మాజీ సర్పంచ్ పుండ్లిక్, ఎంపీటీసీ సిరిమొల్ల లక్ష్మణ్, బీజేపీ నాయకులు సోమేశ్ బండారే, దేవిదాస్‌పటేల్, చక్రధర్‌పటేల్, మారుతి, శ్యామ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలిగా కవితా రెడ్డి

నిర్మల్ అర్బన్, మార్చి 21: నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలిగా వై. కవితా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బార్ అసోసియేషన్ కార్యవర్గంలోని పలు పోస్టుల కోసం బుధవారం వరకు నామినేషన్లు స్వీకరించారు. శుక్రవారం నాటితో నామినేషన్ల ఉపసంహరణ ఉండగా, 28వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉపాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కవితా రెడ్డిని గురువారం పలువురు న్యాయవాదులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవితా రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.


కవితా రెడ్డిని సన్మానిస్తున్న న్యాయవాదులు

# ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం


పూజలకు హాజరైన భక్తులు

భైంసా, మార్చి 21: పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి జ్యువెల్లరీ మార్కెట్‌లో లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో గురువారం స్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య కల్యాణం జరిపించారు. ముందుగా ఉత్సవమూర్తుల పల్లకీ శోభాయాత్ర నిర్వహించి ఎదుర్కోళ్ల సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి పాటలు కొనసా గించారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, తూమోల్ల దత్తాత్రి, గంగారెడ్డి, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రం తనిఖీ


పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

నిర్మల్ అర్బన్, మార్చి 21: నిర్మల్ పట్టణంలోని సోమవార్‌పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ తనిఖీ చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో మన ఊరు మన బడి కింద చేపడుతున్న పనులను పరిశీలించారు. కౌన్సిలర్ మేడారం అపర్ణ ప్రదీప్, డీఈ సంతోష్ ఉన్నారు.
నర్సాపూర్(జీ), మార్చి 21: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తుల పుష్పలత పరిశీలించారు. ఆర్ఐ వేణుగోపాల్ ఉన్నారు. 167 మంది విద్యార్థులకు 165 మంది హాజరైనట్లు చీఫ్ ఎగ్జామినేషన్ ఆఫీసర్ సదానందం తెలిపారు.

## పోస్టర్ విడుదల

ఖానాపూర్, మార్చి 21: పట్టణ శివారులోని రేణుకా ఎల్లమ్మ ఆలయ 8వ వార్షికోత్సవ వాల్ పోస్టర్‌ను గౌడ సంఘం నాయకులు గురువారం విడుదల చేశారు. ఈ నెల 26 నుంచి వచ్చే నెల 2 వరకు ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 26 నుంచి 30 వరకు జోగు ఎత్తుట, 31న పోచమ్మ తల్లికి బోనాలు, ఏప్రిల్ 1న అమ్మవారికి గంగస్నానం, 2న ఎల్లమ్మ తల్లికి బోనాలు, రేణుకామాత-జమదగ్నిల కల్యాణం, రాత్రి ఒగ్గు కళాకారులతో ఒగ్గుకథ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు


దేవునిగూడెంలో చేతిపంపును పరిశీలిస్తున్న ఎంపీవో అనిల్

దస్తురాబాద్,మార్చి 21: గ్రామాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీవో పీ అనిల్ కుమార్ తెలిపారు. మండలంలోని ఆకొండపేట, భూత్కూర్, దేవునిగూడెం గ్రామ పంచాయతీలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న నీటి ట్యాంకులు, చేతి పంపులు, మిషన్ భగీరథ నీటి సరఫరా, మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. గ్రామాల్లోని నర్సరీలను సందర్శించి పలు సూచనలు చేశారు. వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, దేవేందర్, అనిల్, సిబ్బంది, తదితరులున్నారు.

## వడదెబ్బపై అవగాహన కార్యక్రమం

నిర్మల్ అర్బన్, మార్చి 21: నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వడదెబ్బపై డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజేందర్ వైద్యాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలున్నా, వెంటనే వైద్యులను సంప్రదించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అసంక్రమిత వ్యాధుల కార్యక్రమ నిర్వహణ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ విస్తరణ అధికారి రవీందర్, మెప్మా జిల్లా మేనేజర్ సుభాష్, మనీషా, మెప్మా, శానిటేషన్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

## 24న కామదహనం.. 25 న హోలీ

భైంసా, మార్చి 21 : పట్టణంలో 24వ తేదీ ఆదివారం కామదాహన కార్యక్రమం, సోమవారం హోలీ పండుగ నిర్వహించుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు గుజ్జుల్‌వార్ వెంకటేశ్, పురోహితులు తెలిపారు. వేద పండితులు సుధన్‌వాచారి, శిరీన్ బేలె, వీహెచ్‌పీ నగర కార్యదర్శి పెరుగు నవీన్, లంక గంగాధర్, రాందాస్, రాజు, సంతోష్, గోపి, బాపురావు, తదితరులు ఉన్నారు.

# నర్సరీ, ఉపాధి పనుల పరిశీలన

భైంసాటౌన్, మార్చి, 21 : మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో గురువారం ఎంపీడీవో సుధాకర్ రెడ్డి నర్సరీ, ఉపాధి హామీ పనులు పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త వహించాలని నర్సరీ నిర్వాహకులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధిహామీ ద్వారా పని లభించేలా చూడాలని ఏపీవో శివలింగంను ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని జీపీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శి చాట్ల గాయత్రి, ఈసీ రాజేశ్వర్, నాయకులు గణేశ్ పాటిల్, రాంకుమార్, కారోబారి నారాయణ తదితరులున్నారు.


ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో


కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, చిన్నారులు

## సుంక్లిలో పోషణ్ పక్వాడ

భైంసాటౌన్, మార్చి 21: మండలంలోని సుంక్లి గ్రామంలో గురువారం అంగన్‌వాడీ సిబ్బంది పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ భారతి మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు, బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కామోల్ క్లస్టర్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.


నీటి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న భూగర్భజలాల అధికారిణి సుహాసిని

## తాగునీటి ఎద్దడికి చెక్

ఖానాపూర్, మార్చి 21: స్థానిక కుమ్రం భీం చౌరస్తాలోని డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద నీటి సామర్థ్యాన్ని భూగర్భ జలాల అధికారిణి సుహాసిని గురువారం పరిశీలించారు. 400 కుటుంబాలకు సరిపడా నీరు బోర్ల లో నిల్వ ఉండేలా తగిన చర్యలు తీసుకుంటు న్నట్లు ఆమె తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవిలో నీటి ఎద్దడి లేకుండా పనులు జరుగుతున్నాయని వివరించారు.

## ఘన సన్మానం


సోనాను సన్మానిస్తున్న కార్యదర్శి గాయత్రి, నాయకులు

భైంసాటౌన్, మార్చి 21: వానల్‌పాడ్ గ్రామానికి చెందిన సిరికొండ సోనా ఇటీవల జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించడంతో, ఆమెను పంచాయతీ కార్యదర్శి చాట్ల గాయత్రి, గ్రామస్తులు శాలువాతో సన్మా నించారు. మరిన్ని ఉన్నతోద్యోగాలు సాధించాలని ఆకాం క్షించారు. కాగా సోనా నాలుగు ఉద్యోగాలకు అర్హత సాధిం చింది. ఐఏఎస్ సాధించడం తన లక్ష్యమని పేర్కొంది. నా యకులు రాంకుమార్, కారోబారి నారాయణ, గాంధీ ఉన్నారు.

## క్షయ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 21: క్షయ వ్యాధి నిర్మూలనకు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ అన్నారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో గురువారం టీబీ వ్యాధిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధి గ్రస్తులకు మందులు సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని ఆదేశించారు. నిరంతరం పరీక్షలు చేయించాలన్నారు. ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ఉప వైద్యాధికారి రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి రవీందర్‌రెడ్డి, తదితరులున్నారు.


మాట్లాడుతున్న గౌరవాధ్యక్షుడు దామెర రాములు

# ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం

నిర్మల్ అర్బన్, మార్చి 21: నిర్మల్ పట్టణంలో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేదిక గౌరవాధ్యక్షుడు డాక్టర్ దామెర రాములు మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యవంతం చేయడంలో కవిత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మానవ సంబంధాలను కవిత్వం మాత్రమే చేస్తుందని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల హనుమంతు, సలహా సభ్యులు పత్తి శివప్రసాద్, కోశాధికారి పోలీస్ భీమేశ్, సంపత్, సాహితీవేత్తలు తదితరులున్నారు.

## ఓరుగల్లును సందర్శించిన నిర్మల్ కవులు

నిర్మల్ టౌన్.మార్చి 21: నిర్మల్‌కు చెందిన కవులు, రచయితలు గురువారం కవితా దినోత్సవం సందర్భంగా వరంగల్‌లోని చారిత్రక ప్రదేశాలను సందర్శించచారు. వరంగల్‌లోని కాకతీయ కట్టడాలు, వేయి స్తంభాల గుడి, భద్రకాళి ఆలయం, జైనమత మందిరం, తదితర ప్రదేశాలను సందర్శించి వాటి చరిత్రను తెలుసుకున్నట్లు వారు తెలిపారు. వెంకట్, చక్రవర్తి, సుజాత, వెంకటేశ్ పాల్గొన్నారు.

## బాల కవి సమ్మేళనం

భైంసా, మార్చి 21: ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మేధా హైస్కూల్‌లో గురువారం బాలకవి సమ్మేళనం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. జాదవ్ పుండలిక్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


వేయిస్తంభాల గుడి వద్ద నిర్మల్ కవులు

## పంటల మార్పిడిపై అవగాహన కల్పించాలి

నిర్మల్ టౌన్, మార్చి 21: వానకాలం సీజన్‌లో పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఆయా మండలాల వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించా రు. జూన్‌లో రైతులు వానకాలానికి సంబంధించిన పంటలు విత్తుకునే సమయమని, ఆ లోపు రైతు వేదికల్లో పంటల మార్పిడిపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో నకిలీ విత్తనాలు, ఎరువులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఏడీఏలు వినయబాబు, వీణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నిర్మల్ టౌన్, మార్చి 21: పట్టణంలోని పెన్షనర్ల భవనంలో శుక్రవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంసీ లింగన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## గల్ఫ్ కార్మికులకు చేయూతనివ్వాలి

నిర్మల్ టౌన్, మార్చి 21: గల్ఫ్‌లో శిక్షపడిన విదేశీ కార్మికులకు అక్కడి ప్రభుత్వం క్షమాభిక్ష ప్రకటించిందని, భారత కార్మికులను ఆదుకునేందుకు వెంటనే కేంద్రం చర్యలు తీసుకోవాలని ప్రవాస మిత్రలేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్వదేశీ పరికిపండ్ల ఒక ప్రకటనలో కోరారు. కువైట్‌లో మన దేశానికి చెందిన ఎంతో మంది కార్మికులు జైళ్లలో మగ్గుతున్నారని, వారిని తీసుకురావాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని తెలిపారు. కార్మికులకు కావాల్సిన అన్ని రకాల సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలి

లోకేశ్వరం, మార్చి, 21 : లోకేశ్వరంలోని ఎస్సీ హాస్టల్‌ను గురువారం టీజీవీపీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కొట్టూరి ప్రవీణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్‌లో 90 మంది విద్యార్థులు ఉండగా, ఇన్‌చార్జి వార్డెన్‌ను నియమించారన్నారు. వెంటనే రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలని కోరారు. రాత్రిపూట వాచ్‌మెన్ కూడా సరిగ్గా ఉండడం లేదని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. హాస్టల్‌పై పర్యవేక్షణ కరువైందని, వారం క్రితం తెచ్చిన కూరగాయలను వండి పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే వార్డెన్‌ను, జిల్లా ఇన్‌చార్జి అధికారిని సస్పెండ్ చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తోందన్నారు. ప్రజా ఫిర్యాదుల విభాగంలో కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని చెప్పారు. నిర్మల్ పట్టణ కన్వీనర్ జాదవ్ మిథున్ ఉన్నారు.

## రేపు ఖానాపూర్‌కు మంత్రి రాక

ఖానాపూర్, మార్చి 21: ఖానాపూర్ పట్టణంలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు రానున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దయానంద్ తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, రానున్న ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు తాగునీటి వసతులపై సమావేశం

ఖానాపూర్, మార్చి 21: పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు తాగునీటి వసతులు, సరఫరా, వేసవి కాలం, వడదెబ్బలపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సునీత గురువారం తెలిపారు. ఈ సమావేశానికి హెల్త్, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు సకాలంలో హాజరవ్వాలని కోరారు. మండలంలోని 24 గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## మహదేవ్ పురంలో తాగునీటి ఎద్దడి

నిర్మల్ అర్బన్, మార్చి 21: నిర్మల్ పట్టణంలోని మహదేవ్‌పురం కాలనీలో తాగునీటి ఎద్దడి ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు. కొన్ని రోజుల క్రితం మిషన్ భగీరథ అధికారులు కాలనీకి తాగునీటి పైప్‌లైన్ వేశారు. అసలే వేసవి కాలం భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లలో నీరురాక, మిషన్ భగీరథ తాగు నీరు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై మిషన్ భగీరథ డీఈ సంతోష్‌ను వివరణ కోరగా కాలనీ ప్రజలు ఇష్టారీతిన డ్రైనేజీలను తవ్వడంతో పైప్‌లైన్ అక్కడక్కడ లీకేజీ అవుతున్నదని తెలిపారు. కొత్త పైపులు హైదరాబాద్ నుంచి రానున్నాయని, రెండు రోజుల్లో మరమ్మతులు చేసి సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభం

పెంబి, మార్చి 21: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో చలివేంద్రాన్ని తహసీల్దార్ లక్ష్మణ్ ప్రారంభించారు. సిబ్బంది రాజాం, శ్రీను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## దుండగులపై చర్యలు తీసుకోవాలి

భైంసా, మార్చి 21: మల్కాజ్‌గిరి ప్రాంతంలోని జ్యోతినగర్ ధోబీఘాట్ వద్ద ఏర్పాటైన చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని దొంగలించిన దుండగులను అరెస్టు చేయాలని రజక సంఘం సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ సుంకెట పోశెట్టి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిందితులను గుర్తించి, చర్యలు తీసుకోకుంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## గుడుంబా అమ్మితే చట్టరీత్యా చర్యలు

దస్తురాబాద్, మార్చి 21: గుడుంబా అమ్మినా, తయారు చేసినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ యాసీర్ అరాఫత్ హెచ్చరించారు. మండలంలోని దేవునిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఓటు హక్కు వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వాడకం, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఉపయోగం, గుడుంబా నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది షాజీత్, రవి, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా చూసుకోవాలి

దిలావర్‌పూర్ మార్చి 21: ఎండలు మండుతున్న నేపథ్యంలో వడదెబ్బ తగులకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు శ్యామ్‌కుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. ఎండకాలంలో వడదెబ్బ తగులకుండా సరిపడా ద్రవాలు తీసుకోవాలని, ముఖ్యంగా ఓఆర్ఎస్, ఇంట్లో తయారు చేసుకున్న నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు మాత్రమే తీసుకోవాలని సూచించారు. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలన్నారు. ఎంపీడీవో అరుణారాణి, ఎంపీవో అజీజ్‌ఖాన్, ఎంపీవో దివ్యారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పక్షిజాతి పరిరక్షణకు కృషి చేయాలి

ముథోల్, మార్చి 21: పక్షుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పక్షిజాతి సంరక్షకులు వెంకటేశ్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఎడ్‌బిడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఇంటి వద్ద పక్షుల కోసం తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. పాఠశాలకు బర్డ్‌ఫీడర్‌ను బహుమతిగా అందజేశారు.